## సిద్దిపేటలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్


పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలో శుక్రవారం సీపీ ఎన్.శ్వేత అధ్వ ర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ముస్తాబాద్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ పట్టణంలోని మెదక్ రోడ్డు మోడల్ బస్టాండ్ మీదుగా హైదారాబాద్ రోడ్డు నుంచి బిజేఆర్ చౌరస్తా వరకు సాగింది. ఈనెల 6న గజ్వేల్, 7న దుబ్బాక, 8న హుస్నాబాద్, చేర్యాల పట్టణాలల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గౌరవెల్లి ప్రాజెక్టులను సందర్శిస్తారని సీపీ తెలిపారు.పోలీసు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అధికారులు నవీన్‌కుమార్, కేతినేని సురేందర్‌రెడ్డి,ప్రసన్నకుమార్, డిఎస్ మస్కర్, కృష్ణారెడ్డి, రవి కుమార్, భానుప్రసాద్, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఇది ప్రజాస్వామిక వాదుల విజయం : మ్యాడం బాలకృష్ణ


కాంగ్రెస్ నాయకుల సంబరాల దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు4 ప్రభాతవార్త:** విచ్ఛిన్నకర శక్తుల నుండి ప్రజాస్వామ్యం విముక్తి పొందడానిక రాహుల్ గాంధీ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రుజువు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. సుప్రీం కోర్టు తీరుపై ఆయన శుక్రవారం స్పందించారు. ప్రజాస్వామిక విలువలను పాతర వేసే విధంగా మోడీ నిరంకుశ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దాన్ని అడ్డుకునే క్రమంలో రాహుల్ గాంధీని టార్గెట్ చేశారని ఆరోపించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

## రాబోయే శాసన సభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, ఆగస్టు4 ప్రభాతవార్త:** శాసన సభ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. మెదక్ జిల్లాలోని శాసన సభల నియోజకవర్గ పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, పోలింగ్ కేంనరదాల షిఫ్టింగ్, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించాల్సిన అంశాలపై చర్చించారు. 1500 కు మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు ఈసీఐ అనుమతితో ఏర్పాటు చేస్తామని అన్నారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8 ల ద్వారా ఆన్‌లైన్ నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ నర్సింలు, బీజేపీ శ్రీనివాస్, ఏఐఎంఐఎం సయద్ ఇష్రాత్ అలీ, ఐఎన్‌సీ షేక్ సలీం, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక


రాజేందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంతారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు4 ప్రభాతవార్త:** డీసీసీ క్యాంపు కార్యాలయంలో హవేళి ఘనపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, నాగపూర్ సర్పంచి ఒంటరి రాజేందర్‌రెడ్డి శుక్రవారం జిల్లా అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీలో కష్టపడే నాయకులకు విలువ లేదని, ఆత్మాభిమానం చంపుకొని ఉండలేకనే పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో చాలా మంది నాయకులు ఇమడలేక పోతున్నారని, ఏ క్షణమైనా బయటకు రావచ్చని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ హామీలకు మోసపోయిన ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూసునతన్నా రన్నారు. దానిలో భాగంగానే ఈ చేరికలు జరుగుతున్నాయ ని, బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన చాలా మంది నాయకులతో చర్చలు జరుగుతున్నాయని, ఈ నెలాఖరు తరువాత చేరికలు జోరందుకుంటాయని, ఈ సారి మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన వెల్లడించారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు

**940 గ్రామాల గంజాయి స్వాధీనం**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ శివారులోని చిన్నగుండవెల్లి చౌరస్తా వద్ద గంజాయి విక్రయిస్తున్న సమాచారం మేరకు శుక్రవారం వన్ టౌన్ ఎస్ఐ నర్సింగరావు చాకచక్యం వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 940 గ్రామాల గంజాయి స్వాధీనం చేసుకున్నారని వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. మోతె వెంకటేష్, మేక రాజు, అంతగిరి సంజయ్‌లు గంజాయి విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగికరించినట్లు తెలిపారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కావొద్దన్నారు. మత్తు పదర్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల అభివృద్ధి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రోజాశర్మ

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఆగస్టు 4, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. శుక్రవారం చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ సర్కారుకు అండగా నిలువాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి పంటల సాగుకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. అంతుకు ముందు చిన్నకోడూరు నుంచి ఇబ్రహీం నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సమావేశంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షులు పాపయ్య, సర్పంచ్‌లు కాముని ఉమేష్‌చ ం ద్ర, ఎంపిటిసి ఇట్టబోయిన శ్రీనివాస్, నాయకులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**ములుగు, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం తునికిబొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వంక నిఖిల్(23) తునికిబొల్లారంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో సూపర్వైజర్‌గా పనిచేస్తూ ఉండేవాడు. అతని తల్లి శ్రీలతకు ఆరోగ్యం బాగులేకపోవడంతో తండ్రి జనార్ధన్ ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్ళి ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి కొడుకు నిఖిల్ విగతజీవిగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో బోరుణ విలపించారు. సమాచారం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని తండ్రి జనార్ధన్ కొడుకు నిఖిల్ మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు గ్రామస్తులు అనుకుంటున్నారు.

# నడుస్తూ చెత్త ఏరివేత గొప్ప కార్యక్రమం

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**


నడుస్తూ మురికి కాల్వలో ప్లాస్టిక్ వస్తువులు, చెత్తను ఏరివేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేటలో మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచన మేరకు మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ప్రతి రోజు ఒక వార్డులో నడుస్తూ చెత్తను, ప్లాస్టిక్ వస్తువులను ఏరివేయడం గొప్ప కార్యక్రమని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 3వ వార్డు అదర్శనగర్, మహాశక్తి నగర్‌లో మున్సిపల్ పాలక వర్గం, అధికారులు చేపట్టిన నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమంలో పాల్గొని మురికి కాల్వల్లో, రోడ్లుకు ఇరువైపుల పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, చెత్తను ఏరివేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నడుస్తూ చెత్తను ఏరివేసే కార్యక్రమం ఇటు అరోగ్యానికి అటు పట్టణ పరిశుభ్రతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కుళాయిలలో, నీటిని నిల్వ ఉంచకూడదన్నారు. ప్లాస్టిక్ వస్తువులు, చెత్త, చెదారం, హానికరమైన వస్తులు ఇంటి పరిసరా ప్రాంతాల్లో ఖాళీ స్థలంలో మురికి కాల్వలో వేయకుండా మున్సిపల్ నుంచి వచ్చే వాహనానికి అందించాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేగా పాటించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సిద్దిపేట పట్టణం ఇతరులకు అదర్శంగా నిలుస్తుందన్నారు. నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ, అరోగ్య సిద్దిపేటకు సహకరించాలన్నారు. ఎఎంసి చైర్మన్ మచ్చ విజిత వేణు గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్ నాయకులు వంగ రేణుక తిరుమ ల్‌రెడ్డి, నాయిని చంద్రం, నాగరాజురెడ్డి, సాయన్నగారి సుందర్, నాయకం లక్ష్మణ్, వినోద్‌గౌడ్, గ్యాదరి రవి, సాకి అనంద్, కాటం రఘురామ్, గూడాల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గడప గడపకు కాంగ్రెస్

**పాల్గొన్న మాజీ డిప్యూటీ సిఎం తనయ త్రిష**


శేరిరామ్‌రెడ్డి గూడెంలో గడప గడపకు కాంగ్రెస్‌లో పాల్గొన్న త్రిష రాజనర్సింహ

**చౌటకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండలంలోని శేరి రామ్‌రెడ్డి గూడెం, బనరది గూడెం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా తనయ త్రిష రాజనర్సింహా పాల్గొని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలు, చేపట్టే అభివృద్ధి పనులపై గడప గడపకు చేరుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో ప్రజలను నయవంచన చేసి దగా చేసిన బిఆర్‌ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇంట్లో ఉన్న వృద్దులు ఇద్దరికి వృద్దాప్య పించనులు అందచేస్తారని, మహిళలకు 5వందలకే వంట గ్యాస్ సిలెండర్‌ను ఇస్తారని, గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేస్తారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందిస్తారని, రైతులకు 2 లక్షల రూపాయల పంట రునాలను మాఫీ చేస్తారన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పల్లవి జైరాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, అబేద్, కిసానన సెల్ నాయకులు శివకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంటి రమేష్, బిసి సెల్ అధ్యక్షులు గణేష్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు రామస్వామి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా, ప్రధాన కార్యదర్శి జావిద్, ఉపాధ్యక్షులు కైసర్, నాయకులు సుభా ష్‌రెడ్డి (మాజీ జడ్పీటిసి), ఉప్పరి గూడెం మాజీ సర్పంచ్ బాలగొండ, కోర్పోల్ మైపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రభు శేఖర్‌రెడ్డి, బద్రి గూడెం అధ్యక్షులు ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు చింత నాగరాజన, శివయ్య, మల్లేశం, సేరిగూడెం అధ్యక్షులు మినీ రమేష్, మదు, రంగాగౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఐటిసి బిల్డింగ్‌ని పరిశీలిస్తున్న దృశ్యం

## ఎలక్షన్ స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన

**దుబ్బాక, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా దుబ్బాక నియోజకవర్గంలోని లచ్చపేట గ్రామంలో గల తెలంగాణ మాడల్ స్కూల్‌లో ఎలక్షన్ స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో దుబ్బాక నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలసి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ మిషన్‌లు బద్రపరిచే స్ట్రాంగ్ రూంలోపల ఎలక్ట్రిటి కనెక్షన్ పకడ్బందీగా, లోపల కిటికీలు ఫ్లవోడ్‌తో క్లోజ్ చేయాలన్నారు. లోపలి భాగంగో ఫైర్ సిలిండర్లను అమర్చాలన్నారు. స్ట్రాంగ్ రూం చుట్టూ సెక్యూరిటీ ఎస్కార్ట్ తిరిగే విధంగా పిచ్చి మొక్కలు తొలగించి మొరంతో చదును చెయాలన్నారు. పల్లపు ప్రాంతంలో ఇంకుడుగుంత ఏర్పాటు చెయాలని పంచాయతీ రాజ్ ఏఈ రిజ్యాన్‌కి తెలిపారు. రహదారి నుండి దారిపొడవునా విద్యుత్ స్థంబాలు, స్కూల్ అవరణలోపల, బయట పార్కింగ్ ప్రాంతంలో వీది దీపాలు అమర్చాలని, 24 గంటలు స్ట్రాంగ్ రూం చుట్టూ పటిష్ట భద్రత కోసం సిసి కెమెరాలు అమర్చాలని మున్సిపాల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డికి తెలిపారు. అనంతరం దుబ్బాక మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న ఐటిసి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సుమారుగా 17 కోట్లతో నిర్మాణ వ్యయంతో చెపడుతున్న పనులు కొంతకాలంగా ముందుకు సాగలేదని కాంట్రాక్టర్‌ను మందలించారు. రహదారి నుండి ఐటిసి మద్యగల దారిలో సిసి రోడ్డు నిర్మాణం చెయ్యాలని వెంచర్ యాజమానిని ఆదేశించారు. సంపు నిర్మాణం పూర్తికాగానే మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని డీఈకి తెలిపారు. ఎల్క్ట్రిటి ట్రాన్స్ ఫార్మర్‌తో సహ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ అధికారికి తెలిపారు. ఐటిసి బిల్డింగ్‌లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులకు తెలిపారు. ఐటిసి బిల్డింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. వీరి వెంట తహశీల్దార్ జయంత్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపిడిఓ భాస్కర శర్మ, సిఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ గంగరాజు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**ములుగు, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** ట్రాక్టర్‌లో ఉన్న కంకర లోడ్‌ను ఖాళీ చేస్తుండగా ట్రాక్టర్ ట్రాలీకి విద్యుత్ వైర్లు తగిలి డ్రైవర్ మృతిచెందిన సంఘటన ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామపంచాయతీ కమలాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం కమలాబాద్ గ్రామానికి చెందిన ములుగు కృష్ణ (29) అదే గ్రామంలో ఓ మామిడి తోటకు కంకర లోడు ట్రాక్టర్ ట్రాలీలో తీసుకెళ్ళి ఖాళీ చేస్తుండగా విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయాడు. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు అతన్ని లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే కృష్ణ మృతిచెందినట్లు నిర్ధారించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ములుగు పోలీసులు పేర్కొన్నారు.

## మహిళల రక్షణ కోసమే షీ టీంలు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మహిళలకు రక్షణ కల్పించేందుకు షీ టిమ్‌లు పనిచేస్తున్నట్లు ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. శుక్రవారం చిన్నశంరంపేటలో నిర్వహించిన ఆశా కార్యకర్తల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులకు దూరంగా ఉండాలన్నారు. మహిళ భద్రతకు షీ టిం 24 గంటల పాటు మీకు సేవలను అందిస్తుందని తెలిపారు. షి టీం వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరిగే దాడులు తగ్గాయని, గ్రామ స్థాయిలో షి టింలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ గౌడ్, షీ టిం సభ్యులు లక్ష్మీ, స్వరూప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతీయువకులకు ఉచిత లైసెన్స్ పంపిణీ

**ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, ఆగస్టు 4, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గ యువతియువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆర్‌టిఏ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా బిఆర్‌ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ ఫలితం అందుతుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పక డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటుగా హెల్మెంట్‌ను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణాధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ భాస్కర చారి, గన్నె భూంరెడ్డి, దొమ్మగొని ప్రశాంత్ గౌడ్, చేపూరి శేకర్ గౌడ్, ఇర్షద్ హుస్సేన్, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ రైతుల కోసం గొప్ప నిర్ణయం

**ఎంపిటిసిల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్**

**కొండపాక, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ రైతులను రాజులుగా మార్చడానికి కృషి చేస్తున్నడని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం వెలికట్ట క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్‌తో కలిసి మాట్లాడారు. రైతుల పై ఉన్న ప్రేమతో సిఎం కేసీఆర్ రైతు రుణమాఫీ కోసం రూ॥ 19 వేల కోట్ల నిధులను విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 2014 తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో సాగు నీటి ప్రాజెక్‌లను నిర్మించి బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని అన్ని రంగాల కంటె అభివృద్దిలో ముందుంచడన్నారు. ఒకపుడు రైతు అంటే అత్మహత్యలు, అకలి చావులతో తల దించుకొని జీవించాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు రైతు బిడ్డను అని గర్వంగా చెప్పుకొనే స్థితికి ఎదిగాడని వివరించారు. రైతుల బాగు కోసం రైతు బంధు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్‌తోపాటు రూ॥19 వేల కోట్ల రుణమాఫీ చేసిన రైతుల కోసం అలోచిస్తున్న ఎకైక ముఖ్యమంత్రి కేసీఆరే అన్నారు. సమైక్యాంధ్రుల పాలనలో వ్యవసాయం దండుగా అన్న రోజు నుండి ఇప్పుడు వ్యవసాయం పండగ అనే రోజుకు తీసుకొచ్చడని కోనియాడారు. తెలంగాణలో ఉన్న రైతులందరం సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జప్తినాచారం సర్పంచ్ ముస్త్యాల కనకయ్య, బిఆర్‌ఎస్ నాయకులు అరెపల్లి యాదగిరి, సీతరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్‌ఎస్

**-ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం**

**మర్కుక్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు అన్నారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన దేవి సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సత్తయ్యకు బిఆర్‌ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండడంతో అతనికి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును శుక్రవారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్యతో కలిసి మృతుని కూతురు రమ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హయాంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ భాస్కర్, బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి

**చిన్నశంకరంపేట,ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలని జిల్లా విద్యాధికారి రాధా క్రిష్ణ సూచించారు. శుక్రవారం చిన్న శంకరంపేట పట్టణంలోని ఆదర్శపాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణా శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం, వ్రాయడం, నైపుణ్యాలను పెంచడానికి ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరుగుతాయన్నారు. అలాగే విద్యార్థుల్లో ఉన్న కలను బయటకు తీసి ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్, మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి, విశ్వనాథం, సీఆర్‌పిలు సందీప్,నవీన్,సత్యం,సత్యనారాయణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న సీపీ శ్వేత

## ఈ నెల 6న హాఫ్ మారథాన్ రన్

**ఆరోగ్య రక్షణ కోసం వ్యాయమం జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి : సీపీ శ్వేత**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట హరిత, స్వచ్ఛతతో పాటు ఎన్నో రంగాల్లో అదర్శంగా నిలుస్తుందని సీపీ ఎన్.శ్వేత అన్నారు. ఈనెల 6న సిద్దిపేటలో హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్ రన్నింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో అఫ్ మారథాన్ పరుగలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రన్నర్స్‌కు టీ షర్టులు పంపిణీ చేసి మాట్లాడారు. సిద్దిపేట ప్రజల అరోగ్య రక్షణే ధ్యేయంగా ఈనెల 6న హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్ద పెద్ద నగరాల్లో ఈలాంటి కార్యక్రమాలు జరుగుతాయని నగరానికి, పట్టణానికి గౌరవప్రదంగా ఉంటుందన్నారు. అరోగ్య రక్షణ కోసం ప్రజలు వ్యాయామం జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. హాఫ్ మారథాన్‌లో పాల్గొనే వారు ఈనెల 6న ఉదయం 5 గంటలకు డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకోవాలన్నారు. 10కే, 5కే రన్ రంగనాయక సాగర్ కట్టపై ప్రార ంభం అవుతుందన్నారు. హాఫ్ మారథాన్ రన్ కార్యక్రమంలో 4 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపార. మంత్రి తన్నీరు హరీష్‌రావు చొరవ, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, పోలీసుశాఖ అధ్వర్యంలో హాఫ్ మారథాన్ రన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. హరిత, స్వచ్ఛ సిద్దిపేట కార్య క్రమాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే ప్రయత్న ం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారి రఘుపతిరెడ్డి, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి, ప్రతినిధులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని...

## నల్లంపల్లిలో వ్యక్తి దారుణ హత్య

**-ఠాణాలో లొంగిపోయిన నిందితుడు?**


హత్యకు గురైన మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**రాయికోడ్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రయిరాలి భర్తను అతిదారునంగా హతమార్చిన సంఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిధిలోని రాయికోడ్ మండలంలోని నల్లంబల్లిలో గురువారం రాత్రికి చోటు చేసుకుంది. వ్యక్తిని హత్య చేసిన నింధితులు పోలీసు ఠాణాకు స్వయంగా వెళ్లి లొంగిపోయినట్లు తెలుస్తోంది. జహీరాబాద్ రూరల్ సిఐ నోములు వెంకటేష్, రాయికోడ్ ఎస్ఐ వెంకట్‌రెడ్డిల కథనం ప్రకారం...మండలంలోని నల్లంబల్లి గ్రామానికి చెందిన మెటికె కృష్ణ (30) తన భార్య మొలిగొల్లి ప్రశాంత్ (24)తో అక్రమ సంబంధం పెట్టుకుంది. భార్య భర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండటంతో భార్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, తన ప్రియురాలిని వేదిస్తున్నాడని మనుసులో పెట్టుకుని క్రిష్ణను హతమార్చాలని సమయం కోసం ప్రశాంత్ ఎదురు చూస్తూ ఉండగా గురువారం అర్ధరాత్రి క్రిష్ణ గ్రామ శివారులోని దర్గా దగ్గర ఉన్న కల్వర్టు వద్ద ఉండగా ప్రశాంత్ అక్కడికి చేరుకుని క్రిష్ణ తన వెంట తెచ్చుకున్న కారం పోడిని క్రిష్ణ కంట్లో చల్లి, ఇనుప రాడ్డుతో తలపై భాది బీర సీసాతో తలపై గాయం చేయడంతో క్రిష్ణ అక్కడికి అక్కడే తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడు క్రిష్ణ తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. నిందితులు ప్రశాంత్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.

## బిఆర్‌ఎస్‌ను ఇంటికి పంపేది కాంగ్రెస్సే

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంతారెడ్డి తిరుపతి రెడ్డి**


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

**చిన్నశంకరంపేట,ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపేది కాంగ్రెస్ పార్టీనే అని పార్టీ జిల్లా అధ్యక్షుడు కంతారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి ఎస్ కొండాపూర్‌లో గడప,గడపకు కాంగ్రెస్ యాత్రలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు పర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలను గ్రామస్తులకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బారస పతనం ఖాయం అని అన్నారు. రానున్నది కాంగ్రెస్సే అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ, శ్రీమన్నారాయణరెడ్డి, రాంచందర్, రమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రేమ్ రాథోడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, పట్టణ అధ్యక్షులు వెంకట్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, ఏసు రెడ్డి, రామస్వామి, వెంకటేష్, భూపతి, వెంకటేష్, సిద్దిరాంరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు అక్బర్,లింగం, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## చౌడపూర్ మండల నూతన తహసీల్దార్‌గా ప్రభులు

**-పోలింగ్ కేంద్రాలు సందర్శించి,బిఎల్ఓలకు సూచనలు అందించిన ఎమ్మార్వో**



పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్న అధికారులు

**చౌడపూర్ ఆగస్టు4,ప్రభాతవార్త :**
రాష్ట్రంలో జరిగిన తహసీల్దార్ల బదిలీల ప్రక్రియలో చౌడపూర్ మండల నూతన తహసీల్దారుగా బి.ప్రభులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన మాట్లాడుతూ...ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని మండల ప్రజలు తనకు సహకరించాలని తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని మరికల్,కొత్తపల్లి,కన్మన్ కాల్వ వివిధ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి,బిఎల్ఓలు చేయాల్సిన పనులను ,పలు సూచనలను అందించారు.ఈవీఎంల పనితీరు,ఓటు హక్కు ప్రాధాన్యత గురించి బిఎల్ఓలకు మరియు ప్రజలకు వివరించారు.పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది వెంకటగిరి,లింగప్ప,తదితరులు సందర్శించారు.

## రైతు మేలు కోరే ప్రభుత్వం



విలేకరులతో మాట్లాడుతున్న రూపం వెంకట్‌రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు04, ప్రభాతవార్త:**
రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రైతు సంఘం జిల్లా నేత రూపం వెంకట్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసేందుకు ఉచిత విద్యుత్, పంటపెట్టుబడి క్రింద రైతుబంధు, రైతురుణమాఫి, సాగునీటి ప్రాజెక్టులు, రైతుభీమా వంటి పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని ఆయన ఉదహరించారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం రూపం వెంకట్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో రైతులు ఉత్సాహంగా సాగు చేసుకుంటున్నారన్నారు. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళే రైతులు నేడు స్వగ్రామాలలో వ్యవసాయం చేసుకుంటూ భరోసా బ్రతుకుతున్నారన్నారు. స్వల్పకాలంలోనే దేశానికీ ధాన్య బండాగారంగా తెలంగాణ నిలిచిందంటే దాని వెనుక ప్రభుత్వ కృషిని గుర్తించాలన్నారు. ఎన్నికల ముందు రైతన్నలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నిలబెట్టుకుందని, ఏకకాలంలో పంటరుణమాఫీని చేపట్టి మాట నిలబెట్టుకున్నారని రూపం వెంకట్‌రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో సురమళ్ళ సుభాష్, ఎనుముల రమేశ్, విజయ్, నరేందర్, కుమార్, బాలరాజ్, మధు, జంగయ్య ఉన్నారు.

## బోరుబావి త్రవించి ...ఔదార్యాన్ని చాటిన వీర్లపల్లి

**-మోటరు బిగించి ప్రారంభించిన ఎంపిటిసి కొమ్ము కృష్ణ**



బండకుంట తండాలో బోరుమోటార్ ప్రారంభించిన కొమ్ము కృష్ణ తదితరులు

**నందిగామ ఆగస్టు4,ప్రభాతవార్త :**
మానవ సేవయో మాధవసేవగా భావించి ఎంతోమంది అభాగ్యులకు నిలువ నీడలేని నిరాశ్రయులకు గూడు కల్పించి నిరుపేదల గుండేలో వీర్లపల్లి శంకర్ చరగని ముద్ర వేసుకున్నారనడంలో అతిశయోక్తి లేదు.మంచినీళ్ల కోసం అలమట్టిస్తున్న గిరిజన తండా వాసులకు స్వంత ఖర్చులతో బోరు బావి త్రవించి తన ఉధార స్వభావాన్ని చాటుకున్నారు.నందిగామ మండలం బండకుంట తండాలో ఇటివల టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ బోరుబావి త్రవించారు.ఈ నేపథ్యంలో శుక్రవారం నందిగామ ఎంపిటిసి-2 తండాలో బోరుబావికి మోటర్ బిగించి ప్రారంభించారు.తండా వాసుల మంచినీటి కష్టాలు తీర్చిన వీర్లపల్లికి,ఎంపిటిసి కొమ్ము కృష్ణలకు గిరిజనులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఎంపిటిసి-3 దేపల్లేకు కుమారస్వామి గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు,దేపల్లే యాదయ్య గౌడ్,ఎంపిటిసి-1 చంద్రపాల్ రెడ్డి,తడకల జంగయ్య,బి.జంగయ్య గౌడ్,జి.శ్రీశైలం, గిరిజనులు కార్యకర్తలు ఉన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

**కందుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కందుకూరు జెడ్పి టిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి మంద జ్యోతిపాండు, వైస్ఎంపిపి జి శమంత ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నేదునూరు, మాన్యగూడ గ్రామాలలో రూ 25 లక్షల వ్యయంతో నిర్మించన్ను వివిధ అభివృద్ది పనులు సిసి రోడ్లు అండర్ గ్రౌడ్ డ్రేనేజి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు అరోగ్యంగా అనందంగా ఉంటారన్నారు. దాని కోసం రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి ప్రత్యేక చొరువతో గ్రామాల అభివృద్దికిప్రత్యే క నిదులు తేవడం మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నా రు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో స్తానిక సర్పంచ్ కె రామక్రిష్ణారెడ్డి, ఎంపిటిసి ఇందిర, డైరెక్టర్ పాండురంగారెడ్డి, నాయకులు యాదిరెడ్డి, బాలరాజ్, నర్సింహ్మ, అమరేందర్‌రెడ్డి, దేవేందర్, ప్రభాకర్‌రెడ్డి అజీజ్, కుమార్, రూప్‌చందర్, కరునాకర్‌రెడ్డి, శ్రీధర్, నాగేష్ పాల్గొన్నారు,



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ప్రజాప్రతినిధులు

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు

**-బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదు**
**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి**

**కోట్‌పల్లి, ఆగస్టు 4,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీతోనే పలు అభివృద్ధి పనులు జరిగాయని బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రంలో ఎలాగైతే బీజెపి పార్టీ గల్లంతయిందో అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కుడా బీజెపి,బీఆర్ఎస్ పార్టీలు అలాగే గల్లంతు అయితాయన్నారు. కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకోని రుణమాఫీ ప్రకటన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ హయంలో వేసిన రోడ్లు తప్ప కొత్తగా చేసింది ఏమి లేదన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ హయంలో రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య శ్రీ పథకం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకరావడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసాన్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయమన్నారు. బీజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ప్రజలకు మభ్యపెట్టెందుకే రైతు రుణమాఫీ ప్రకటన చేయడం జరిగిందన్నారు. బీసీలకు బీసీబంధు, దళితులకు దళితబంధు, మైనార్టీ బంధు అని చెప్పడం తప్ప ఏవరికి ఇచ్చింది ఏమి లేదన్నారు. దళితబంధు పథకం ద్వారా వచ్చిన దళితబంధు కుడా అదే పార్టీ చెందిన కార్యకర్తలకే ఇవ్వడం సిగ్గుచెటన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడేమో బీసీబంధు, మైనార్టీ బంధు అంటూ ప్రజలకు మభ్యపెట్టడం ఓట్లు కోసమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే వంటగ్యాస్ రూ. 500,కే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే కనీస పింఛన్ రూ.5,వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి ఏడాది 2, లక్షల ఉద్యోగాల భర్తీ అన్ని పంటలకు గిట్టుబాటు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. సోంత స్థలంలో ఉంటే ఇంటి నిర్మాణం కోసం రూ.5, లక్షలు సాయం భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ.15, వేలు సాయం భూమి లేని రైతు కూలీలకు రూ.12,వేలు సాయం ఇవ్వడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మోత్కుపల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సూరని సురేష్‌లను ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు తలారి రాజు,రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, సోషల్ మీడియా అధ్యక్షులు అనంద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శశికాంత్, ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వినోద్‌నాయక్, నాయకులు పి,రాజేందర్‌రెడ్డి, మోనయ్యచారీ, కావలి సురేష్, దుర్గంచెర్వు పాండు, అమీర్‌పటేల్,ఖాజా, మందల రాజు, తలారి బాబు, తదితరులు పాల్గోన్నారు.



మోత్కుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్,పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నర్సింహారెడ్డి

# మద్యం షాపుల లైసెన్సుకు దరఖాస్తుల స్వీకరణ

**-ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.నవీన్‌చంద్ర**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌చంద్ర

**వికారాబాద్,ఆగష్టు 04, ప్రభాతవార్త:**
2023-25 రెండు సంవత్సరాల కి గాను మద్యం షాపుల లైసెన్సు కోసం ఈ నెల 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.నవీన్‌చంద్ర తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 59 మద్యం షాపుల ఉన్నాయని, తాండూరు ఎక్సైజ్ పరిధిలో 18 షాపులు, వికారాబాద్ ఎక్సైజ్ పరిధిలో 15 షాపులు, మోమిన్‌పేట్ ఎక్సైజ్ పరిధిలో 6 షాపులు, పరిగి ఎక్సైజ్ పరిధిలో 12 షాపులు, కోడంగల్ ఎక్సైజ్ పరిధిలో 8 షాపులు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 9 షాపులు ఎస్సీ రిజర్వు, 2 షాపులు ఎస్టీ రిజర్వు, 6 షాపులు గౌడ కులస్థులకు రిజర్వు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 42 షాపులు జనరల్ అనగా, ఎవరైన ధరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మద్యం షాపులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి కెటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లక్కీ డ్రాలో పాల్గొనే వారు రూ.2 లక్షలు డీడీ రూపంలో, చాలానా రూపంలో ధరఖాస్తు ఫారంతో వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. 13,15,16 సెలవు దినాలు మినహా ప్రతినిత్యం కార్యాలయ వేళల్లో ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. డీడీ, చాలానా రూపంలో చెల్లించిన రూ.2 లక్షలు తిరిగి చెల్లించబడదని స్పష్టం చేశారు. కొత్త మద్యం షాపులు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపిరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ లు చంద్రశేఖర్, అనంతయ్య, సైదులు, రాగ వీణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో సమయపాలన ఏది?

**-సమయపాలన పాటించని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు**

**ధారుర్ ఆగస్టు4,ప్రభాతవార్త :**
పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమయానికి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఒకవేళ వచ్చినా ఏదో ఒక దరఖాస్తు విచారణ అంటూ వంక పెడుతూ కార్యాలయం నుంచి తిరిగి బయటికి వెళ్లుతుంటారు.ఇలాంటి ఘటనలు ధారుర్ మండలంలో పరిధిలోని దోర్నాల గ్రామంలో చోటు చేసుకుంది.10 : 30 నిమిషాలకు కూడా తలుపులు తెరవకోపవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటు గ్రామాలకు సమయానికి రాక అటు మండల కార్యాలయంలో లేక ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారు.పలు పంచాయతీ కార్యాలయాలు కొంతకాలంగా సమయపాలన పాటించడం లేదు.విధులకు ఎప్పుడు వస్తున్నారో..తిరిగి ఎప్పుడు వెళ్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది.సమస్యలు పరిష్కరించాల్సిన అధికారుల సమయానికి రాకపోతే ఎలా అని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయ పాలన పాటించని కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.



తాళం వేసి ఉన్న దోర్నాల గ్రామపంచాయతీ కార్యాలయం

**సమయపాలన పాటించని కార్యదర్శులపై చర్యలు తీసుకుంటాం**
**-ఎంపిఓ షఫీఉల్లా కాన్ ధారుర్ మండలం**

పంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరు అయినా,సమయపాలన పాటించకపోయిన పంచాయతీ కార్యదర్శిపై శాఖపరమైన చర్యలను తప్పకుండా తీసుకుంటామని ఎంపిఓ షఫీఉల్లా ఖాన్ తెలిపారు.

# రైతు రుణమాఫీతో మీ రుణం మరువలేం



పెద్దేముల్‌లో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రైతు భాధలను తీర్చేందుకు రుణమాఫీ చేసిన సిఎం కేసిఆర్ మీ రుణం మరువలేమని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అన్నారు. సెప్టెంబర్ రెండవ వారంలోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలంటు సిఎం కేసిఆర్ ఆదేశాలు ఇవ్వడం పట్ల శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరాస్తాలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి సి,రంగయ్య, పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, ఉపాద్యాక్షులు శేఖర్, కార్యదర్శి వెంకట్, సీనియర్ నాయకులు నరేష్‌రెడ్డి,శిబ్లి, సి,రాములు,చందర్ నాయక్, రాములు నాయక్, ఈశ్వర్‌గౌడ్, రమేష్‌గౌడ్, ఎల్లప్ప, రాంచెంద్రి, రమేష్,వెంకట్, యువనాయకులు మాదవ్‌రెడ్డి, గేల్, నర్సిములు, బ్యాగరి శ్రీను, మల్లేశం,రాము, శ్రీశైలం, కోహీర్ శీనన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్ మండలంలో..**

**దౌల్తాబాద్, ఆగస్టు 4ప్రభాతవార్తః** రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటన పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి



ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న మోకిల గ్రామానికి చెందిన రైతులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మోకిల గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏకంగా ప్రభుత్వానికి చెందిన భూమిని కబ్జా చేసి కంచె నిర్మాణం చేపడుతున్నారని వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంట పొలానికి వెళ్లే దారిని ఆక్రమించుకుని కడీలు పాతి కంచె నిర్మాణం యధేచ్ఛగా చేపట్టారు. ఆ దారిన పోయే రైతులకు దారి లేక ఇబ్బంది పడుతున్నారు. ఆక్రమణ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, పాతిన కడీలను తొలగించి దారిని పునరుద్దరించాలని కోరుతున్నారు. ఆరు దశాబ్దాల కిందట మోకిల గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెం.197లో పేదలకు అసైన్డ్ పట్టా ఇచ్చింది. రైతులు ఆ భూమిని అభివృద్ధి చేసుకుని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. కాగా తాజాగా రియల్ వ్యాపారి కంచె వేయడం వల్ల ఆ దారిన పోయే రైతులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని వారు గగ్గోలు పెడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సంకష్ట హర చతుర్ది పూజలు

**షాద్‌నగర్, ఆగస్టు 4, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని 20వ వార్డులో గల శ్రీ గణేశ దేవాలయంలో శుక్రవారం సంకష్ట హర చతుర్థిని పురస్కరించుకొని షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ దంపతులు, షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ శ్రీశైలంలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి వారికి ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ మాట్లాడుతూ...మున్సిపల్ పరిధిలోని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగిందని అన్నారు.వినాయకుడిని దర్శించుకున్నా వారిలో 7వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ రాజు దంపతులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, గ్రంథాలయ వైస్ ఛైర్మన్ అందే మహేశ్వర్, జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ప్రమ్‌సాయికుమార్, కోఆప్షన్ సభ్యుడు కిషోర్ తదితరులు ఉన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

## యువత క్రీడా రంగంలో రాణించాలి



బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థి తరుణ్ సందేశ్‌ను అభినందిస్తున్న అనిల్ కుమార్

**తాండూరు టౌన్ ఆగస్టు4,ప్రభాతవార్త :**
యువత క్రీడా రంగంలో రాణించాలని డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గత నెలలో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి త్వైకండో పోటీలో కురిగి మరియు పుంసే విభాగంలో రెండు బంగారు పతకాలు సాధించిన తాండూరు పట్టణానికి చెందిన తరుణ్ సందేశ్‌ను డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...త్వైకండో సాధనతో శరీరక మానసిక దృఢత్వంతో పాటు స్వీయ నియంత్రణ మరియు క్రమశిక్షణ నేర్పుతుందని తెలిపారు.

## దుద్యాల్ గ్రామసర్పంచ్ విధుల నుంచి తొలగింపుపై స్టే విధించిన హైకోర్టు



సర్పంచ్ ఖాజాను సన్మానిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్, ఆగస్టు4,ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా దుద్యాల్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై జిల్లా పంచాయతీ అధికారి ఫిబ్రవరి 17న విచారణ నిర్వహించడం జరిగింది.ఈ విచారణలో సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డుసభ్యులు,పంచాయతీ కార్యదర్శి సమక్షంలో గ్రామపంచయతీలో రికార్డులను పరిశీలించడం జరిగింది.పరిశీలన అనంతరం సర్పంచ్‌కు షోకాజు నోటీస్‌లను ఇవ్వడం జరిగిందని ఖర్చులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించకపోవడంతో జిల్లా కలెక్టర్ సర్పంచ్ ఖాజాను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.తనను విధుల నుండి తొలగించడంపై రాష్ట్ర హైకోర్టుకు వెళ్ళగా పరిశీలన అనంతరం సర్పంచ్ తొలగింపుపై స్టే విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని సర్పంచ్ ఖాజా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హైకోర్టు స్టే ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు.

## రౌడి షీటర్లు, రౌడిలు సత్ప్రవర్తన కలిగి యుండాలి

**-ఎస్ఐ కాశీనాథ్**



రౌడీలకు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ

**పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
రౌడి షీటర్లు, కమ్యునల్ రౌడీలు, సస్పెక్ట్ షీట్లు కలవారు ఇకముందు సత్రవర్తన కలిగి యుండాలని ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను, కమ్యునల్ రౌడీలను, సస్పెక్ట్ షీట్ వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఇక ముందు సత్రవర్తన కలిగియుండాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ షీట్ ఉండి కూడా ఏదైనా నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుంచి వారిపైన ఎలాంటి కేసు నమోదు కాకపోతే వారిపై ఓపెన్ అయిన షీట్‌ను క్లోజ్ చేయడానికి ప్రతిపాదనలు పంపిస్తామని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదిన పోలీస్ స్టేషన్‌కు హాజరై విధిగా సంతకం చేయవలసి ఉంటుందని అన్నారు. షీట్స్ కలవారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

**-మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి**



తహసిల్దార్ కిషన్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
ప్రజలకు అందుబాటులో ఉంటు రెవిన్యు పరంగా వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని తహసిల్దార్‌ను మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి కోరారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇటివల పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చెలా చొరవ చూపాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. తహసిల్దార్ కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో రెగొండి, మారెపల్లితాండా సర్పంచ్‌లు హైదర్, పాండు నాయక్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**తాండూరు టౌన్ ఆగస్టు4,ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రాపపంచాయతీ కార్మికులను వేధిస్తున్న చంద్రవంచ సంగెంకలాన్ పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం తాండూరు మండల ఆఫీస్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు.30వ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ....తాండూరు మండలంలో మూడు నెలల పెండింగ్ జీతాలు పెట్టుకొని చెల్లించకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు ,సర్పంచ్‌లతో కలిసి గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్నారని చంద్రవంచ సంగెం కలాన్ సెక్రటరీలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.లేనిచో పెద్దఎత్తున ఉద్యోమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తాం దూరు సీనియర్ నాయకులు భీమయ్య,మండల అధ్యక్షుడు శాంతమ్మ,వెంకట మ్మ,జిలాని భీమయ్య,రవి నరసింహులు, కిరణ్, కిష్టప్ప, బషీరాబాద్, మండల అధ్యక్షుడు శ్యామప్ప నరేష్,లక్ష్మీ,చందు,పెద్దేముల్ మండల శ్రీనివాస్ బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కోసం తండాలోని గిరిజనానికి అనువైన స్థలాన్ని గుర్తిస్తాం

**అక్కన్నపేట తహసీల్దార్ సంజీవ్‌కుమార్**

**అక్కన్నపేట, ఆగస్టు4, ప్రభాతవార్త**

మండలంలోని మైసమ్మవాగుతండా పంచాయితీ నిర్మాణం అక్కడి గిరిజనానికి దూరంగా ఉంటుందని అక్షేపణలు తెలిపిన విషయంపై శుక్రవారం ప్రభాతవార్త కథనం ప్రచురించిన విషయంపై తక్షణమే అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ సంజీవ్‌కుమార్ స్పందించి గిరిజనానికి అనువైన స్థలంలోనే స్థలాన్ని గుర్తించి పంచాయితీ భవన నిర్మాణం చేపట్టేందుకు అనుమతినిస్తామని ఆయన ప్రకటించారు. అనంతరం ఈ విషయంపై స్పందించిన ఎంపిడివో సత్యపాల్‌రెడ్డి తహసీల్దార్ స్థలాన్ని కేటాయించిన అనంతరం తాము నిర్మాణానికి పూనుకుంటామని స్పష్టం చేశారు.

**వార్త ప్రభావం**

## సీజనల్ వ్యాధులు సోకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి : కౌన్సిలర్



డ్రైడే ఫ్రైడేలో భాగంగా కుళాయిలో నిల్వ ఉంచిన నీటిని తొలిగిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఅనంద్ అన్నారు. రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు అదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా శుక్రవారం 37వ వార్డులో కౌన్సిలర్ బాల్‌లక్ష్మీఅనంద్ అధ్వర్యంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ కుళాయిలలో, పూల మొక్కల కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలిగించారు. కుళాయిలలో, పూల మొక్కల కుండీలలో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉంచకుండా శుభ్రం చేసుకో వాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంత్రి హరీష్‌రావు లక్ష్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. వార్డు ప్రత్యేక అధికారి శ్రీకాంత్, వార్డు బిఅర్ఎస్ అధ్యక్షులు జక్కుల రాజు, జువ్వన్న ప్రసాద్, బయ్యారం యాదగిరి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

**బెజ్జంకి, అగస్టు 4, ప్రభాతవార్త :** మండల నూతన తహశీల్దార్‌గా నల్లా వెంకటరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అయన అంతకు ముందు కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల తహశీల్దార్‌గా వెంకట్‌రెడ్డి పని చేస్తూ బదిలీపై బెజ్జంకి తహశీల్దార్‌గా వచ్చారు. ఈ మేరకు అయన బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో సా ్వగతం పలికారు.

### ఘనంగా తల్లిపాలు, అన్న ప్రసన్న వారోత్సవాలు



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కోహెడ, అగస్టు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రగుంటపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అన్న ప్రసన్న కార్యక్రమంతో పాటు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము, అంగన్‌వాడీ టీచర్ ఖమ్మం రమాదేవి, అయా నాగు రాజేశ్వరి, రజిత, నాగు అఖిల, చిట్యాల ముత్తవ్వ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### తల్లి పాలే పిల్లలకు శ్రేయస్కరం



తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, ఆగస్టు4 ప్రభాతవార్త:** తల్లి పాలే పిల్లలకు ఎంతగానో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్యమ్మ, మిషన్ శక్తి స్పెషలిస్ట్ కవితలు అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని పూసల గల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు వెంట నే ముర్రు పాలు తప్పనిసరిగా తాగించాలని, వీటి వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కమల అంగన్వాడీ టీచర్ సరళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### సెకండ్ ఏఎన్ఎంలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



పోలీసుల అదుపులోకి తీసుకున్న సెకండ్ ఏఎన్ఎంలు

**పెద్దశంకరంపేట, ఆగస్టు4 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాకు పెద్దశంకరంపేట మండలం నుండి తరలి వెళ్తున్న సెకండ్ ఏఎన్ఎంలను శుక్రవారం పెద్దశం కరం పేట ఏఎస్ఐ సునీత ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసు కొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సెకండ్ ఏఎన్ఎంలు రమాదేవి, సుభాషిణి, నాగమణి, సంతోష, రాణి, లలిత, శివలీల తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### కోహెడ తహశీల్దార్‌గా సురేఖ బాధ్యతలు

**కోహెడ, అగస్టు 4, ప్రభాతవార్త :** మండల తహశీల్దార్‌గా శుక్రవారం కొనుకుల సురేఖ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన జావిద్ అహ్మద్ బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లాకు వెళ్లారు. కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల తహశీల్దార్‌గా పని చేసిన సురేఖ బదిలీపై కోహెడ మండల తహశీల్దార్‌గా బాధ యతలు స్వీకరించారు. నయాబ్ తహశీల్దార్ రాజిరెడ్డి తహశీల్దార్ సురేఖకు స్వాగతం పలికారు.

### ఫిషర్‌మెన్ జిల్లా చైర్మన్‌గా రొయ్యల హరిప్రసాద్

**రామాయంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణానికి చెందిన రొయ్యల హరిప్రసాద్‌ను ఫిషర్‌మేన్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు తిరుపతిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ సుజాత

## నాగల్‌గిద్దాలో ఘనంగా బాలమేళ

**నారాయణఖేడ్, జులై 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దాలో ఘనంగా బాలమేళా కార్యక్రమం అజీమ్ ప్రేమ్‌జీ పౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఇంచార్జి సీడీపీఓ సుజాత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గురువారం మండల కేంద్రమై న నాగల్ గిద్దాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పిల్లల కు అంగన్‌వడీ పాఠశాలకు పంపించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రం లో బాలింతలకు , పిల్లలకు గుడ్లు, పౌష్టికహారం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పిల్లలకు ఆట పాటలతో పాటు అంగన్‌వాడీ సెంటర్లలో టీచర్లు పిల్లలకు విద్యను అందిస్తున్నారన్నారు. పిల్ల ల తల్లిదండ్రులు గుర్తించి పాఠశాలకు పంపేలా తల్లితండ్రులు కృషి చేయాలని అన్నారు. బాల బాలికలకు గర్భవతులకు పేద మహిళలకు పుష్టికరమైన ఆహారం అందించడానికి ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వ పర్యవేక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. ఆరు సంవత్సరాల లోపు బాల బాలికలకు సరైన పౌష్టికాహారం అందిస్తుందన్నారు. గర్భం దాల్చిన నుంచి ప్రసావనంతరం వరకు పిల్లలకు ఆరు సంవత్సరాల వరకు పౌష్టికారం అందించడం ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తుందన్నారు. పక్షం రోజులపాటు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం కూడా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ పండరినాథ్, పాఠశాల హెచ్ఎం మనోహర్, ఐసీడీఎస్‌మండల సూజర్‌వైజర్ మంజూల, విద్యకమిటీ ఛైర్మన్ రాజు, అంగన్‌వాడీ టీచర్లు ఎ.నిర్మల దామర్‌గిద్దా తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలుతున్న సీజనల్ వ్యాధులు.. కండ్ల కలకలం కలవరం

**నారాయణఖేడ్, జులై 4 ప్రభాతవార్త:** చలితో చిన్నగా మొదలయ్యే జ్వరాన్ని నిర్లక్ష్యం చేస్తే అది ప్రాణాలకే దారి తీస్తుంది. ముఖ్యంగా మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి. ఆడ దోమ కుట్టడం వల్ల మలేరియా వస్తుంది. దోమ కుట్టినప్పుడు రక్తంలో ఉన్న మలేరియా వ్యాధిని కలిగించే ప్లాస్మాడియం సూక్ష్మజీవులు దోమ జీర్ణకోశంలో చేరి అనేక మార్పులు చెంది స్పోరో జాయింట్లుగా మీరో జాయింట్లుగా మారి తిరిగి దోమ లాలజలంలోకి చేరుతుంది. ఆ దోమ ఆరోగ్య వంతుడైన మనిషిని కుట్టినపుడు అవి శరీరంలోకి ప్రవేశిస్తుంది. మనిషి రక్తకణాల మీద దాడి చేసినపుడు లక్షణాలు బయటపడుతాయి. దోమ కుట్టిన పదకొండవ రోజులోపు మలేరియా జ్వర లక్షణాలు భయటపడుతున్నాయి. మూడు రకాల్లో మలేరియా కనిపిస్తుంది.

కండ్ల కలం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ఇప్పటి వరకు వేలాది మందికి సోకినట్లు , సమాచారం. ఇంట్లో ఒకరికి వస్తే మిగతా కుటుంబ సభ్యులకు సోకుతుంది. పెద్దలు, పిల్లలు తేడా లేకుండా కండ్ల కలక వ్యాధి వ్యాప్తి చెందుతుంది. గాలి, నీరు బట్టలు ఒకరివి ఒకరు వాడటం వల్ల వేగంగా విస్తరిస్తుంది. నారాయణఖేడ ప్రాంతంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు, గురుకుల పాఠశాలల విద్యార్థులు కండ్ల కలకలంతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా వైద్య శాఖ అధికారులు స్పందించి వైద్య చికిత్సలు అందించాలని నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆవిర్భా సభను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, అగస్టు 4, ప్రభాతవార్త:** ఈనెల 12న హైదారాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ అవిర్భా సభను విజయవంతం చేయాలని మంజీరా రచయితల సంఘం పిలుపునిచ్చింది. మంజీరా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, రచయిత అంజయ్య, రచయిత తోట అశోక్, నందిని భగవాన్‌రెడ్డిలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో రైటర్స్ ఫోరమ్ కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న అసహన రాజకీయాలకు వ్యతిరేకంగా, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా బుద్ధి జీవులైన రచయితల గొంతు విప్పాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని సెక్యులర్ భావాలు కలిగిన రచయితల సంఘాలను ఏకం చేసి సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫోరమ్ అధ్వర్యంలో ఈనెల 12న హైదారాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవిర్భావ సభను ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సభకు ప్రముఖ నటుడు ప్రకాష్‌రాజ్, శ్రీనివాస్, మీర్ అయూబ్ అలీఖాన్, భూక్యాలు పాల్గొంటారని తెలిపారు. సభకు జిల్లా నుంచి రచయితలు, కవులు, కళాకారులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

### అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కౌన్సిలర్ శోభరఘురామ్**



తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్. అగస్టు 4, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని 42వ వార్డు మోహినిపూర 4వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిడ్డకు తల్లిపాలే శ్రేయస్సుకారమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పుష్ప, కళ్యాణి, ఎఎన్ఎం లక్ష్మి, అశ కార్యకర్త అనురాధ, వార్డులోని గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డీలక్స్ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

**సిద్దిపేట రూరల్(నారాయణరావుపేట), అగస్టు 4, ప్రభాతవార్త :** అర్టీసి డీలక్స్ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగొంది-జక్కాపూర్ గ్రామాల మధ్యన శుక్రవారం జరిగింది. చిన్నకోడూరు ఎస్ఐ సుభాష్‌గౌడ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోడూరు మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామానికి చెందిన చిలకల తిరుపతిరెడ్డి(54) సిద్దిపేటలో అల్లుడి ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం వెళ్లి పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో గుర్రాలగొందిలో ఏపీజీవీబీ బ్యాంకులు డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో వేములవాడ డిపోకు చెందిన డీలక్స్ అర్టీసి బస్సు ఢీ కొట్టడంతో తిరుపతిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ వివరించారు.

### విద్యార్థులకు బ్యాగులు, క్రీడా సామాగ్రి పంపిణీ

**మిరుదొడ్డి, అగస్టు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలోని ఎర్త్ ఫౌండేషన్ దత్తత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, క్రీడా, సంగీత సామాగ్రితో పాటు టై, బెల్టులు, బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ పాఠశాలను దత్తతకు తీసుకోవడం విద్యార్థుల అదృష్టమన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరెడ్డి, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కో డైరెక్టర్స్ ముద్ర రాజు, అంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

## అర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పర్యటించి మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఆలయాల అభివృద్ధికి విరాళాలు అందజేశారు. మండల పరిధిలోని యశ్వంతరావుపేటలో ఇటీవల ముత్తయ్య మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మానెపల్లికి చెందిన కట్ట రమేష్ మృతి చెందిగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అందుగులపల్లిలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ ఆలయాన్ని పరిశీలించి ఆలయ అభివృద్ధికి 25 వేల రూపాయల విరాళం అందజేశారు. అందుగులపల్లిలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చర్చి అభివృద్ధికి 25 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, పొంతన లేని పనులతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభు త్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, టీపీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్, ఫిషర్‌మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, పోతారెడ్డి, కోఆప్షన్ సభ్యులు యాదుల్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కౌడిపల్లి మండల అధ్యక్షులు దన్‌సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్వేష, లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, నిరంజన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, కృష్ణ, మైసయ్య, గోప్య నాయక్, శేఖులు, బాలయ్య, యాదయ్య, నెల్లూరు భిక్షపతిగౌడ్, రాములు, లక్ష్మాగౌడ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

### పంచాయితీ సిబ్బంది సమ్మెకుసంఘీభావం ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పంచాయితీ సిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కరించి వారి సమ్మెను విరమింప జేయాలన్నారు. గ్రామాల్లో పంచాయితీ కార్మికులది ముఖ్య భూమిక అని, వారు లేకపోతే పారిశుద్ధ్యం పేరుకుపోయి అపరిశుభ్రత నెలకొంటుందని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, టీపీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్, ఫిషర్‌మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, పోతారెడ్డి, కోఆప్షన్ సభ్యులు యాదుల్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కౌడిపల్లి మండల అధ్యక్షులు దన్‌సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్వేష, లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, నిరంజన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, కృష్ణ, మైసయ్య, గోప్య నాయక్, శేఖులు, బాలయ్య, యాదయ్య, నెల్లూరు భిక్షపతిగౌడ్, రాములు, లక్ష్మాగౌడ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు న్యాయం జరిగే విధంగా రుణమాఫీ చేయాలి

**-మండల బీజేపీ అధ్యక్షులు దయాకర్‌గౌడ్**



మాట్లాడుతున్న మండల బీజేపీ అధ్యక్షులు దయాకర్‌గౌడ్

**కొల్చారం, ఆగస్టు4 ప్రభాతవార్త:** రైతులకు న్యాయం జరిగే విధంగా రుణమాఫీ చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో దయాకర్‌గౌడ్ మాట్లాడుతూ రైతులకు 2018 డిసెంబర్ 11 తరువాత బ్యాంకు వారు విధించిన వడ్డీతో సమా రుణమాఫీ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు, అధికారంలోకి వచ్చిన తరువాత ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని రైతులకు వాగ్దానం చేసి కేసీఆర్ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులను మోసం చేసి కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందాలని రైతు రుణమాఫీ ప్రకటించిన కేసీఆర్ అసలు, వడ్డీ మాపీ చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. లేదంటి ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, ఎనగండ్ల శక్తి కేంద్రం ఇంచార్జి సిద్ధిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డీఎస్‌వో బ్రహ్మారావును కలిసిన మండల రేషన్ డీలర్లు



డీఎస్‌వో బ్రహ్మారావును శాలువాతో సన్మానిస్తున్న మండల రేషన్ డీలర్లు

**కొల్చారం, ఆగస్టు4 ప్రభాతవార్త:** నూతనంగా వచ్చిన డీఎస్‌వో బ్రహ్మారావును మండల రేషన్ రేషన డీలర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, కోశాధికారి శ్రీనివాస్, మెదక్ మండల అధ్యక్షులు భిక్షపతి, మండల అధ్యక్షులు అంతాగౌడ్, చిన్నశంకరంపేట మండల అధ్యక్షులు నర్సింలు, మనోహరాబాద్ మండల అధ్యక్షులు అజయ్, టేక్మాల్ మండల అధ్యక్షులు భూపాల్‌గౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు అజీమ్, డీటర్ల సంఘం నాయకులు తోట శ్రీనివాస్, కరుణం శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, శంకర్, నవీన్, ఏగొండ, బాల్‌రాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి అండగా సిఎంఆర్‌ఎఫ్

**30 మందికి రూ.13లక్షల 47వేలు పంపిణీ**



లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎంతగానో దోహదపడుతున్నాయని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని చింత ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 మంది లబ్ధిదారులకు ఎల్ఓసిలను అందచేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు మెరుగైన ఆరోగ్యం కోసం ఇప్పటి వరకు సిఎంఆర్‌ఎఫ్‌లో కోట్లాది రూపాయలను పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న దేశం నాయకులు

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్**

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ డిమా ండ్ చేశారు. శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలోని ఆర్డివొ కార్యాలయం ఎదుట తమ పార్టీ నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో బెన్ షాలోమ్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోయారని నష్టం జరుగుతుందని తెలిసినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. అంతే కాకుండా పట్టణ కేంద్రంలో రహదారులన్ని పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు పరిహారం అందించడంతో పాటు దగ్ధమైన రహదారులను బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు మామిడి తిరుపతి, వరియోగుల శ్రీనివాస్, కార్యదర్శులు బత్తుల శంకర్, బైరి శ్రీనివాస్, నాయకులు ఎండి హస్సన్, ఆకుల వెంకటేష్, వీరయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పసి పిల్లలకు ముర్రుపాలు పట్టించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**



ఒకటో వార్డులో తల్లిపాల వారోత్సవాల దృశ్యం

**హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు4, ప్రభాతవార్త**

పుట్టిన పసి పిల్లలకు ముర్రుపాలను కచ్చితంగా పట్టించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తెలిపారు. శుక్రవారం రోజున పట్టణంలోని శివాజీనగర్‌లోని అంగన్‌వాడి కేంద్రం, హనుమాన్‌నగర్‌లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన పోశకాలు ముర్రుపాలలోనే అధికంగా ఉంటాయన్నారు. కాన్పు అయిన గంట నుండి నాలుగు రోజుల వరకు ఇచ్చే పాలనే ముర్రు పాలంటారన్నారు. బిడ్డకు కావాల్సిన తొలి పోశక రక్షణ ఈ పాలలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డితో పాటు అంగన్‌వాడీ టీచర్ జి తిరుమల, ఆయా మంజుల, ఏఎన్ఎం కవిత, ఖూశ కార్యకర్తలు రజిత, కోమల, ఆర్పీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకోవాలి**

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతీ మొక్కని సంరక్షించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవె ంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలోని 5వ వార్డు హనుమాన్ నగర్‌లో 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మొక్కల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న మొక్కలను నాటడంతో పాటు నాటిన మొక్కల మొక్క సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దర్జాగా మైసమ్మవాగుకు రైతు ఎసరు

**విషయం బయటకు పొక్కి పనులను ఆపివేయించిన తహసీల్దార్**



మైసమ్మవాగు స్థలంలో అక్రమంగా చదును చేయిస్తున్న రైతు

**అక్కన్నపేట, ఆగస్టు4, ప్రభాతవార్త**

ఏకంగా జలవనరులను ఇనుమడించేందుకు దాంతో పాటు వ్యవసాయానికి అవసరమైన సాగునీటిని అందించే మైసమ్మవాగుపై ఓ రైతు కన్నేసాడు. దర్జాగా శుక్రవారం నాడు పట్టపగలు జేసిబిని ఉపయోగించి వాగును చదును చేసే ప్రక్రియకు పూనుకున్న వైనం బహిర్గతంగా కొనసాగించడంతో అక్కడి రైతాంగం విస్తుపోయి హుటాహుటిన తహసీల్ అధికారులను సమాచరం అందించారు. దీంతో స్పందించిన తహసీల్దార్ సంజీవ్‌కుమార్ తమ సిబ్బందిని వాగు స్థలానికి పంపగా విషయం తెలిసిన రైతు పొన్నాల అంజయ్య జేసిబిని అక్కడి నుండి పంపివేసి ఇది నాకు చెందిన పట్టాస్థలమంటూ బుకాయించాడు. దీంతో తహసీల్దార్ సంజీవ్‌కుమార్ ఆరా తీసి ఈ స్థలం ప్రభుత్వానికి చెందిన జలవనరుగా తేల్చి నీకు గతంలో కేటాయించిన 31గుంటల స్థలాన్ని సర్వేచేయించి నిర్ధారించుకోవాలని వాగును చదును చేయడంకానీ ఎలాంటి కార్యకలాపాలను కొనసాగించకూడదని హెచ్చరించి వదిలేసాడు.

### నేడు వ్యవసాయ శాస్త్రవేత్తల రాక

**కొల్చారం, ఆగస్టు4 ప్రభాతవార్త:** నేడు (శనివారం) ఉదయం 8 గంటలకు తునికి రామానాయుడు అగ్రికల్చర్ కళాశాలకు సంబంధించిన శాస్త్రవేత్తలు వరి పంటలో చీడ పీడల నివారణకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి మండల కేంద్రమై కొల్చారం గ్రామానికి వస్తున్నారు. గ్రామ రైతులందరూ హాజరు కావాలని వ్యవసాయ అధికారులు కోరారు.

### రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**మిరుదొడ్డి, అగస్టు 4, ప్రభాతవార్త :** ఈనెల 7న హన్మకొండలో జరిగే రాష్ట్రాస్థాయి అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో జావలిన్ త్రో బి.వెన్నెల అండర్ 16 విభాగంలో జావెలిన్ త్రో, వంద మీటర్స్‌లో వెంకటేష్‌లు ఎంపికైనట్లు పీఈటీ వెంకట్‌రెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనా విద్యార్థులను పాఠశాల హెచ్ఎం జగదీశ్వర్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

### మణిపూర్‌లో అల్లర్లు ఆగాలని.. మెదక్ చర్చిలో జడ్పీటీసి ప్రార్ధనలు

**న్యాల్‌కల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మణిపూర్‌లో కొనసాగుతునన హింసలు అదుపులోకి వచ్చులా ఆశీర్వదించాలని జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ శుక్రవారం మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యురాలు స్వప్న భాస్కర్ మాట్లాడుతూ ప్రభువు దయ చూపులతో మణిపూర్‌లో అల్లర్లు అదుపులోకి వచ్చి అందరూ సోదర, స్నేహ భావాలతో ఉండేలా కరుణించాలని ఏసుప్రభువును వేడుకున్నట్లు పేర్కొన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణఖాండ ఆగేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.



శ్రీ వైకుంఠపురం గోశాలకు దాతల సహకారంతో ఎండు గడ్డిని తరలిస్తున్న దృశ్యం

## శ్రీ వైకుంఠపురం గోశాలకు ఎండుగడ్డి బహుకరణ

### -జిల్లా గోరక్షక్ ప్రముఖ్ ప్రభు కుమార్ గౌడ్

**చౌటకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ పరిధిలోని శ్రీ వైకుంఠాపురం దేవాలయ గోశాలకు మండల కేంద్రమైన చౌటకూరు రైతులు సమకూర్చిన ఎండు గడ్డిని శుక్రవారం గోశాలకు తరలించారు. ఇటీవల వైకుంఠపురంలోని గోశాలలో ఉన్న ఎండు గడ్డి షాట్ సర్క్యూట్‌తో కాలిపోవడంతో పశువుల మేతకు అవస్థలు పడుతుండగా ప్రతి ఏడాది మండల కేంద్రం నుంచి శ్రీ వైకుంఠపురంకు గ్రామం నుంచి ఎడ్ల బండ్లతో ఊరేగింపుకు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకునే భక్తులకు విషయం తెలుపగా స్పందించిన రైతులు 60 గడ్డి వాములు సమకూర్చడంతో విహెచ్‌పి, భజరంగ్ దళ్ నాయకులు వాహనాలను సమకూర్చుకుని శ్రీ వైకుంఠపురం గోశాలకు ఎండు గడ్డిని తరలించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గోరక్షక్ ప్రముఖ్ ప్రభు కుమార్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఎండు గడ్డిని దానం చేసిన రైతులు గంగారం, మాణిక్యం, రాంరెడ్డి, పంతులు శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు : డిఇ

**జోగిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** జోగిపేట ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో భారీ ఎత్తున విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని, ఇక నుంచి విద్యుత్ బకాయిల వసూళ్లలో సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని జోగిపేట ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడారు. డివిజన్ పరిధిలోని అందోలు, నారాయణఖేడ్ సబ్ డివిజన్లలో మొత్తం 22కోట్ల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. 13కోట్ల గృహ విద్యుత్ బకాయిలు, కోటి రూపాయల వాణిజ్య బకాయిలు, రూ.4 కోట్ల వ్యవసాయ బకాయిలు, 3 కోట్ల వీధి దీపాలు, 2 కోట్ల పాఠశాలలు, వివిధ మతాల ప్రార్థనా మందిరాలయాలు, మందిరాలకు సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీకి సంబంధించి 1.60కోట్లు, అందోలు-జోగిపేట మున్సిపాలిటీకి సంబంధించి రూ.46లక్షల వీధి దీపాల బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలపారు. ఈ బిల్లుల వసూళ్లు చేయటంలో కిందిస్థాయి సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. వాణిజ్య బిల్లుల వసూళ్లు ఎఇ స్థాయి అధికారులు చూస్తారన్నారు. బకాయిల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని, ఒక వేళ సరిగ్గా పనిచేయని వారికి ఇంక్రిమెంట్లు నిలిపివేయటంతోపాటు క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం మీటర్ రీడింగ్ విధానంలో కూడా మార్పు వచ్చిందని, గతంలో మీటర్ రీడింగ్ తప్పులవల్ల ఇబ్బందులు పడుతున్నామంటూ పలు ఫిర్యాదులు వచ్చిన సందర్భంగా సాసా యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దీనివల్ల మీటర్ రీడింగ్‌లో అక్రమాలకు చెక్ పడుతుందన్నారు. ఈ యాప్‌లో వినియోగదారుడు సెల్ఫ్‌బిల్లింగ్ చేసుకోచ్చని సూచించారు. వినియెగదారులు కూడా తమ సిబ్బందికి సహకరించి సకాలంలో విద్యుత్ బకాయిల చెల్లించాలన్నారు.

## చతుర్థి పూజలు అందుకున్న చందన లేపనుడు

### -ఆలయాల్లో భక్తుల సందడి, అన్నదానం

**న్యాల్‌కల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని రేజింతల్, హద్నూర్ గ్రామాల శివారులోని చందన లేపనుడు స్వయంభూవు శ్రీ సిద్దివినాయకుడు, వరసిద్ది వినా యకుల ఆలయాలు భక్తులతో సందడి మారాయి. ఉదయం ఆలయాల అర్చకులు స్వయంభూవు విగ్రహాలకు చందన లేపనం చేసి అభిషేకరం నిర్వహించి రంగు రంగు పూలతో, గరకతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక శ్రావణ మాసం కావడంతో ఆయా ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని గణపతి దర్శనం చేసుకున్నారు. రేజింతల్ ఆలయంలో సిద్ది బుద్ది సమేత గణపతి కళ్యాణోత్సవాన్ని వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తూ ఘనంగా నిర్వహించారు. రేజింతల్ ఆలయాన్ని రంగు రంగు పూలతో అందంగా అలంకరించారు. రేజింతల్, హద్నూర్ ఆలయాలకు చేరుకున్న భక్తులకు దాతల సహకారంతో భక్తులకు ప్రసాద, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం

**మనూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండలంలోని రాణాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం మాలాద్రి స్వామి సమక్షంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, గ్రామ సర్పంచ్ దినకర్, మాజీ సర్పంచ్ రాజు, గ్రామ ప్రముఖులు సిద్రాం పాటిల్, సుభాష్‌రావు పాటిల్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, గ్రామ సర్పంచ్ దినకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, గ్రామ ప్రముఖులు మాలిపటేల్ సిద్రాం పాటిల్, మాజీ సర్పంచ్ రాజు, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ గోపాల్, సుదర్శన్ గౌడ్, గోపాల్‌రెడ్డి, నగేష్ గౌడ్, జనార్థన్‌గౌడ్, బషన్న, విఠల్‌రెడ్డి, నారాగౌడ్, పండరి పాటిల్, ప్రకాష్ రావు, అనంతు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతి



ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 4.ప్రభాతవార్త:** రైతుల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతి అని నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ మాచునూరి రాజుయాదవ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం వద్ద పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాబిషేకం చేశారు.ఈ సందర్బంగా రాజుయాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫి చేయడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని గుర్తుచేశారు.రైతులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ అహర్నిషలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చి కెసిఆర్ ను మళ్ళి సిఎం ను చేయాలని రైతులను రాజుయాదవ్ కోరారు.ఈ కార్యక్ర మంలో రైతుబంధు మండల అధ్యక్షులు రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కృపాచారి, సూరారం నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మోతీలాల్ ఓస్వాల్ బిజినెస్ ఇంపాక్ట్ కాన్ఫరెన్స్

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ దేశం అంతటా పెరుగుతున్న ఫ్రాంచైజీల స్ఫూర్తిదాయకంగా కనెక్ట్‌అయ్యే సంప్రదాయాన్ని కొనసాగించింది. బ్రోకింగ్ సేవలలో వారి శ్రేష్ట తను గౌవరవించేందుకు కంపెనీ 2023 జూలై 29 మరియు 30వ తేదీల్లో ముంబైలో మోతీలాల్ ఓస్వాల్ బిజినెస్ ఇంపాక్ట్ కాన్ఫరెన్స్ 6వఎడిషన్‌ను నిర్వహించింది. భారతదేశం 100, భారతదేశం యొక్క అమృత్ కాల్లో ఈక్విటీ అవకాశాలపై దృష్టి సారించిన సెషన్ల తరువాత అవార్డులు గుర్తింపు ఇవ్వ బడ్డాయి.



మాక్స్ కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

## అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపండి

### -అధికారులకు కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండలంలోని భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మాక్స్ సొసైటీ కాలనీ, బొంబాయి కాలనీల్లో స్థానిక కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అధికారులతో కలసి సమస్యలను పరిశీలించారు. ఆయా కాలనీల్లో పర్యటించిన కార్పోరేటర్ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాక్స్ సొసైటీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్య పరిష్కారానికి జలమండలి అధికారులు నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు చేయాలన్నారు. కాలనీలో మ్యాన్ హోల్స్‌ని పరిశుభ్ర పర్చి కొత్త డ్రైనేజి పైప్‌లైన్ కొరకు ప్రతిపాదనలు పంపాలని జలమండలి అధికారులకు సూచించారు. ఓపెన్ డ్రైన్ పనులకు సైతం ప్రతిపాదనలు చేయాలన్నారు. బొంబాయి కాలనీలో నిర్మాణ దశలో ఉన్న రైతు బజార్ పనులను కార్పోరేటర్ పరిశీలించి త్వరలోనే బజార్‌లో ప్రజలకు కూరగాయలు, చేపలు, చికెన్ దుకాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కాలనీల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివకృష్ణ, ఇంజినీరింగన అధికారులు ఎస్ఈ శంకర్, డిఈ నరేందర్, ఏఈ చంద్రశేఖర్, మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, రామరావు, కాలనీ వాసులు హుస్సేన్, సలీం, బిఆర్ఎస్ నాయకులు జైపాల్ రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతినగర్‌లో బస్తీ దర్శన్

**రామచంద్రావరం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయి జ్యోతి నగర్ కాలనలో శుక్రవారం బస్తీ దర్శన్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి కాలనీలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ పుష్పనగేశ్ మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజి పైప్‌లైన్ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. కాలనీలో తాగునీటి సమస్య, ఓపెన్ డ్రైన్ శుభ్రం చేయుట, శానిటేషన్ సమస్యలను గుర్తించినట్లు పేర్కొన్నారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశ్విన్ గౌడ్, రాజనర్సింహ, మురళీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, బేగరి పెంటయ్య, బలరాం, భారతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం : ఏఎన్ఎం మేమమాలిని



తల్లిపాల వారోత్సవంలో తల్లులకు అవగాహన కల్పిస్తున్న ఏఎన్ఎం హేమమాలిని

**జహీరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యకరమని గోపన్‌పల్లి సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, ఏఎనఎం బి హేమమాలినిలు అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం గోపన్‌పల్లి సబ్ సెంటర్ పరిధిలోని గొట్టిగార్‌పల్లిలో వైద్య శిబిరాన్ని నిర్వహించి తల్లిపాల వారోత్సవాన్ని జరుపుకున్నారు. తల్లిపాలతో బిడ్డ ఎదుగులతో పాటు ఆరోగ్యంగా ఉంటుం దన్నారు. బిడ్డ జన్మించిన వెంటనే తల్లి పాలు తాపితే అమృతంతో సమానమన్నారు. తల్లి తన బిడ్డకు తన పాలను తాపితే బ్రెస్ట్ క్యాన్సర్ లాంటి అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి రావన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ జ్యోతి, ఆశ వర్కర్ సావిత్రి, గ్రామస్థులు నారాయణ యాదవ్, తిమోతి, గర్బిణి మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి




ఏఎన్ఎంలను విడుదల చేయాలని మద్దతు పలికిన కాంగ్రెస్ నాయకులు

**నర్సాపూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గత 20 సంవత్సరాలుగా సెకండ్ ఏన్ఎంలు తమ విధులు నిర్వర్తిస్తు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటు అసెంబ్లీ ముట్టడికార్యక్రమానికి వెళుతున్న సెకెండ్ ఏఎన్ఎంలను అరెస్టు చేయడం సరికాదని సెకెండ్ ఏఎన్ఎంలు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నారని సెకెండ్ ఏఎన్ఎం లను అరెస్టు చేసి నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలోప్రజలకు సేవలందించిన సెకెండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయకుండా రెగ్యులర్ నోటిపికేషన్ విడుదల చేసి ప్రభుత్వం మా పట్ల అమానుషంగా ప్రవర్తింస్తుందన్నారు. రెగ్యులర్ చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదని తెలిపారు.తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె పిలుపు ఇవ్వగా మేము సమ్మెకు వెళుతుంటే ఇలా అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ రద్దు చేసి సెకెండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు.సెకెండ్ ఏఎన్ఎం లను పోలీసులు అరెస్టు చేసినందులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, మండల ఉప సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్ తదితర సంఘాల వారు సెకెండ్ ఏఎన్ఎం లకు మద్దతుగా నిలిచారు. ఈ సెకెండ్ ఏఎన్ఎం లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈమేరకు పోలీసలు అరెస్టు అయిన వారిలో రెడ్డిపల్లి పిహెచ్ సెకెండ్ ఏఎన్ఎంలు షీలా, బాలమణి, నాగరాణి, కనకలత, దేవి, స్వప్న, కవితలు కాగా శివ్వంపేట పిహెచ్ సి సెకెండ్ ఏఎన్ఎం లు లక్ష్మి, శేకమ్మ తదితరులున్నారు.

### సెకండ్ ఏఎన్ఎం లను విడుదల చేయాలని మద్దతు

న్యాయమైన సమస్యల సాదన కోసం ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న సెకెండ్ ఏఎన్ఎం లను అరెస్టు చేసినందున వెంటనే వారిని విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్,ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు అజ్మత్, నాయకులు సురేశ్‌నాయక్, ఉదయ్‌కుమార్,శ్రీశైలంయాదవ్, శివప్రసాద్‌గౌడ్ ఇతర సంఘాలనాయకుల నందం తదితరులు తమ మద్దతు పలికి సెకెండ్ ఏఎన్ఎం లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బదిలీపై వెళ్ళిన ఏడిఎకు సన్మానం

**నర్సాపూర్, ఆగస్టు 4.ప్రభాతవార్త:** నర్సాపూర్ వ్యవసాయ శాఖలో ఏడిఎ గా పని చేసిన సురేఖ హైద్రాబాద్ కు బదిలీ పై వెళ్ళిన ఆమె కు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో రైతులు, వ్యవసాయాధికారులు, సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు.వ్యవసాయాధికారులు, సిబ్బంది బదిలీ పై వెళుతున్న ఏడిఎ సురేఖ ను శాలూవాలతో ఘనంగా సన్మానించారు.ఈందర్బంగా ఏడిఎ సురేఖ రైతులకు వ్యవసాయం పై చేసిన సేవలను వారు కొనియాడారు.అదేవిదంగా ఘురాసంఘం మండల వ్యవసాయాధికారి వెంకటేశ్ బదిలీ పై వెళ్తున్న ఏడిఎ సురేఖ ను శాలూవాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో రైతులు, వ్యవసాయాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌లలో కనీస వసతులు కల్పించాలి

### -సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర బానప్ప

**పాపన్నపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో కనీస వసతులు కల్పించాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రీసిటీ ఎంప్లాయిసన యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి చంద్ర బానప్ప ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సబ్‌స్టేషన్‌లలో 4వ ఆపరేటర్‌ను నియమించాలని, 3వ ఆపరేటర్‌లకు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. సబ్ స్టేషన్‌లలో కనీస వసతులైన తాగునీరు, గ్లాసులు, గమ్ షూస్, హెల్మెట్, రేయిన్ కోర్ట్స్,ఎర్త్‌రాడ్లు, పంపిణి చేయాలన్నారు. ప్రతి సబ్ స్టేషన్‌లో మెయింటేనెన్స్ లేక కంట్రోల్ రూం లేక ఆపరేటర్‌లు నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సబ్ స్టేషన్‌లో నైట్ వాచ్‌మెన్ లేక రాత్రి వేళలో ఆపరేటర్లు ఒంటరిగా ఉండాల్సి వస్తోందని, ఫలితంగా ఆపరేటర్లు పరేషాన్ అవుతున్నారని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సబ్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకంటే యూనియన్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని వస్తుందని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ సత్యనారాయణను సన్మానించిన వీరశైవులు



ఎమ్మెల్సీ సత్యనారాయణను సన్మానిస్తున్న జిల్లా వీరశైవ లింగాయత బాధ్యులు

**సదాశివపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన పటాన్‌చెరు బిఆర్ఎస్ నాయకులు కె సత్యనారాయణను శుక్రవారం జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయ ప్రకాష్, బీరంగూడం అధ్యక్షులు బసవరాజు, పటాన్‌చెరు అధ్యక్షులు శివరాజ్‌పాటిల్, ప్రధాన కార్యదర్శి ఆవంచ సుధాకర్, జిల్లా సమాజం పెద్దలు ఆకుల శంకరప్ప, ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి పోచారం అశోక్‌లో ఎమ్మెల్సీ సత్యనారాయణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్‌లో సిఎం కేసిఆర్‌కు పాలాభిషేకం



సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**సదాశివపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రైతుల పంట రుణాలను మాఫీ ప్రక్రీయ శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో పట్టణంలో మార్కెట్ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయంలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా పటాకులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అర్హులైన రైతులందరి పంట రునాలను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని బాధిత అధికారులకు ఆదేశాలు జరీ చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, నాయకులు నాగభూషణం, కుమార్ గౌడ్, నల్ల శంకరన, కరుణాకర్, ఆరీఫ్, ఎంకేపల్లి రాములు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, విద్యాసాగర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సదాకుల కుమార్, కోడూరు రమేష్, ప్రేమ్ కుమార్, రాజు, మైనార్టీ అధ్యక్షులు ఖమేల్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### మునిపల్లిలో ...



సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మునిపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** అర్హులైన రైతుల పంట రుణాలను (1 లక్ష రూపాయలు) పక్షం రోజుల్లో మాఫీ చేయాలంటూ అధికారులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల జారీ చేయడం హర్షణీయమని బిఆర్ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన మునిపల్లిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు పైతర మీనాక్షి సాయికుమారన, ఎంపిపి అధ్యక్షులు గౌడిగామా శైలజ శివశంకర్, బిఆర్ఎస్ నాయకులు పైతర సాయికుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు శివశంకర్, మాజీ ఎంపిపి అధ్యక్షులు చంద్రయ్య, ఆరణాసి సతీష్‌కుమార్, సర్పంచ్ రమేష్, వీరన్నపాటిల్, విశ్వనాథం, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్, చెన్న వీరయ్య, మల్లేశం, భాస్కర్, రామకృష్ణ, లింగంపల్లి వెంకటేశం, పాండు, ఆనంద్ మౌలానా, మణయ్య, గాండ్ల నరేష్, చిన్న చెల్మెడ మోహన్, రైతులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ ప్రకటనపై బీఆర్ఎస్ సంబురాలు



రాయపోల్‌లో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**రాయపోల్,ఆగస్టు4 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని,రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు.సిఎం కేసిఆర్ రైతులకు రుణ మాఫీ చేయడంతో శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిల చిత్ర పటాలకు మండల ప్రజాప్రతినిధులు, రైతులు పాలాభిషేకం చేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..2018 ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు లక్ష రూపాయల రుణ మాఫి సిఎం కేసిఆర్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు,రైతు బీమా,వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అలాగే కాలేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయకసాగర్ ప్రాజెక్టులు నిర్మించి రైతులకు కాలువల ద్వారా చెరువులు నింపుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా మన బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని,మళ్లి మన ముఖ్యమంత్రిగా సిఎం కేసిఆర్ ఉంటారని వారు అన్నారు. కార్యక్రమంలోఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, గ్రామ సర్పంచ్ మౌనికరాజిరెడ్డి, నాయకులు ఇప్ప దయాకర్,సత్యనారాయణ, మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వలస కార్మికుడి మృతి

**మనూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** లారీ డ్రైవర్ ఆజాగ్రత్తగా లారీ తోలడంతో ఓ వలస కార్మికుడు రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన మండలంలోని దోవూర్ చౌరస్తాలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఏ నాయక్ కథనం ప్రకారం... దోవూర్ చౌరస్తాలోని రైస్ మిల్లులో శుక్రవారం తెల్లవారు జాము బీహార్ రాష్ట్రంలోని యాకుత్‌పూర్‌కు చెందిన రహీం (25) గత మూడు రోజుల క్రితం కూలీ పనులు చేసుకునేందుకు రైస్ మిల్లులో కార్మికుడిగా చేరాడన్నారు. రోజులాగానే రైస్ మిల్లులో పనులు ముగించుకుని గురువారం రాత్రికి రైస్ మిల్లు వద్ద నిద్రిస్తుండగా మిల్లులో ఉన్న లారీని డ్రైవర్ ఆజాగ్రత్తగా నిద్రిస్తున్న రహీరంపై నుంచి లారీని పోనిచ్చాడన్నారు. రహీం అక్కడికి అక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్ వహీద్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.



కంది జడీహెచ్ఎస్‌లో మూత్రశాలల దృశ్యం

## నీటి కటకట-మురుగుదొడ్ల దుర్గందం

### పట్టించుకోని పాలకులు, అధికారులు

**కంది, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు నిత్యం అవస్థలకు గురికావాల్సి వస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు విద్యను ఆర్జిస్తున్నారు. పాఠశాలలో బాల బాలికలకు వేరు వేరుగా మరుగుదొడ్ల సౌకర్యం ఉన్నా పరిశుభ్రం చేసుకునేందుకు నీటి కట కట ఉండటంతో మూత్రశాలలు, మరుగుదొడ్లు ముక్కు పుటలదిరేలా దుర్వాసన వెదజల్లుతున్నాయి. మూత్రశాలకు వెళ్లాలంటేనే ఇబ్బందులు పడాల్సిన దుస్థితి దాపురించిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పాఠశాలలోని మరుగుదొడ్లు, మూత్రశాలలతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం అవస్థలు పడకతప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు పాఠశాలలో నీటి సౌకర్యం కల్పించి పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వినతి చేస్తున్నారు.

## బోధనలో అభ్యసన సామాగ్రి తప్పనిసరి

### -మండల విద్యాధికారి నీలకంఠం



ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు కొనసాగుతున్న దృశ్యం

**పాపన్నపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బోధనలో అభ్యసన సామాగ్రి వినియోగం తప్పనిసరి అని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. మండలంలోని ఆయా పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు తొలి మెట్టుపై శిక్షణ తరగుతులు కొనసాగుతున్న విషయం విధితమే. శిక్షణలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ఎంఈఓ నీలకంఠం శిక్షణా తరగతిని ఉద్దేశించి మాట్లాడుతూ గతేడాది నిర్వహించిన తొలి మెట్టు కార్యక్రమంతో మంచి ఫలితలు సాధించినందున ఈ సారి కూడా రెండవ మారు తొలి మెట్టును నిర్వహించేందుకు విద్యా శాఖ సూచనల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ అంజాగౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, రిసోర్సు పర్సన్లు స్వామి, సంతోష్ కుమార్, ప్రవీణ్, విక్రాంత్, రవీందర్‌రెడ్డి, దుర్గా రాములు, సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరాంరెడ్డి, రాజశేఖర్, పంతులు రాజు, సిఆర్‌పిలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో 108 వాహనం



108 వాహనాన్ని ప్రారంబిస్తున్న జడ్పీటిసి, ఎంపిపి అధ్యక్షులు

**మునిపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** అత్యావసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబా టులో ఉండే 108 వాహనాన్ని శుక్రవారం ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కొత్తగా కొనుగోలు చేసిన 108 వాహనాన్ని జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయికుమార్, ఎంపిపి అధ్యక్షు లు గైడిగామా శైలజ శివశంకర్‌లు జండా ఊపి వా హనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థులకు అందించే అక్షయ పాత్ర విఫలం

### టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్



పాఠశాలలోనిర్వహిస్తున్న అక్షయ పాత్ర భోజనాన్ని పరిశీలిస్తున్న టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 4.ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న బోజనం పథకం కింద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో అక్షయ పాత్ర విఫలం అయ్యిందని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి మద్యాహ్న బోజనం అందించే అక్షయ పాత్ర పథకం ను ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా అక్షయ పాత్ర ద్వార అందించే బోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్షయ పాత్ర ద్వార అందించే బోజనం పూర్తిగా నాసికరంగా ఉందని ఉడకిఉడకని అన్నం ,నీళ్ళ చారుతో విద్యార్థులు తినలేక పోతున్నారని వాపోయారు. విద్యార్థులకు గుడ్లు కూడ సఫరా చేయడం లేదన్నారు.ఇటువంటి నాసిరకమైన బోజనం తింటే విద్యార్థులకు అనారోగ్యం కలిగే ప్రమాదముందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్షయ పాత్ర నిర్వాహకులు పాఠశాల మెను ను పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని అక్షయపాత్ర జోనల్ అధికారి హరిప్రసాద్ మరియు డిఈఓలతో ఆయన పోన్ లో మాట్లాడి విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనాన్ని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలోటిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ తో పాటు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 131వ రోజులకు రెవెన్యూ డివిజన్ దీక్షలు

**రామాయంపేట,ఆగస్టు 4, ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 131వ రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ రామాయంపేట ప్రజలు గత ఏడు సంవత్సరాలుగా రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కొరుకుంటుంటే రాష్ట్ర అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అసెంబ్లీలో పెద్దలందరికి తెలియచేసినందుకు ధన్యా వాధాలు తెలిపారు. జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



రామాయంపేటలో రెవెన్యూ దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు